# అధికార వినియోగం

కథానిక

రావు సిగరెట్టు పొగను గాలిలోకి వదుల్తూ, భూత, భవిష్యద్వర్తమానాలని తిలకిస్తున్నాడు. ప్రపంచంలో ఏ ఒక్కటీ నిలకడగలది గాదని, అందులోనూ జీవితంగూడా ఒకటని, అన్న వేదాంతసమస్యని పరిష్కరించడానికి ప్రయత్నాలు సాగిస్తున్నాడు. అట్లాఅనడం వెర్రితనమని తనింతవరకు వాదించాడు ఎందరితోనో. కాని ఈరోజున తను ఉద్యోగంలేని ఓ నిరుద్యోగి కాబట్టి ఈ మీమాంసకు అవసరం కన్పించింది. చిన్ననవ్వు రాబోయింది తన ఆలోచనలను దూసుకుని. దాన్ని అణగద్రొక్కింది ఒక విధమైన నిరుత్సాహం. ఈ రెంటివల్ల ఒక గట్టి నిట్టూర్పు బయటపడింది.

"ఏమండీ! అలా ఉన్నారు?" లక్ష్మి లకువరహాల పెట్టుగాపలికింది పలుకులు ప్రశ్నార్థకంగా.

ఒక్కసారి రావుచూచాడు లక్ష్మి దిశ. ఆ చక్కనికళ్ళు, తీర్చిదిద్దినట్లున్న సన్ననిపొడుగు ముక్కు, ఎర్రని పెదవులు, చక్కనిగడ్డం, విశాలమైన ముఖలక్షణాలలో కూడుకున్న ఆ లక్ష్మి తనభార్య లక్ష్మి కాక మరేమిటీ! తాను ఏరికోరి తెచ్చుకున్న సిరి.

"ఏమిటండీ! ఆలోచిస్తున్నారు?" అంతరాయంగా అనిపించింది తన ఊహాగానానికి, మధురస్మృతులకు.

"ఆ! ఏమీలేదులే!"

"అదిగాదు! చెప్పండీ!"

"ఏంలేదు లక్ష్మీ! కాస్తకాఫీ పట్టుకురా! చెబుతా" తప్పించుకోడానికి వేశాడెత్తు.

"ఆ! రెడీగాఉంది తెస్తున్నా" అంటూ తుర్రుమంది లోపలికి. అన్న కొంతసేపటికే కాఫీ కప్పుతోతయార్.

మెల్లగా తాగుతున్నాడు ఆలస్యచేదామనే సూచనగా. ఇది గమనించిందో ఏమో, వెంటనే లక్ష్మి—

"ఇందాకేదో చెబుతానన్నారు?"

"ఏంలేదు"

"చెప్పితీరాల్సిందే!" గారాబం ఒలుకుతూ అందామాటలు.

"ఏదో గొడవ లక్ష్మీ. చెబితే నీకుకష్టం కల్గించినవాడినౌతానేమో, అని ఊరుకుంటున్నానంతే నన్ను బలవంతపెట్టకు ఏం!"

"మిమ్మల్నంతగా కష్టపెట్టింది నేనుమాత్రం వినగూడదంటే నవ్వొపోగలరేవరైనా. మీరు పడుతూన్న బాధనాకు చెబితే కొంత తగ్గిపోతుంది. ఊ. చెప్పండీ!"

సిగరెట్టు ముట్టించాడు రావు. దట్టంగా మూగేట్టుగా పొగవదుల్తూ చూస్తున్నాడు దానిలోకే—జరిగిన సంఘటనలను జ్ఞాపకం చేసుకునేందుకు.

"లక్ష్మి నిన్ను నేను పెళ్ళిచేసుకునే ముందుగా నేనెందరిపిల్లల్నో చూశాను. కానినాకు వారెవరు నచ్చలేదు. కారణం వారి అందచందాలేగాక వారికుండవలసిన లక్షణాలు నాకు అనుకున్న రీతిగా వారిలో కన్పించక. కాని ఒక్క విషయం. చిన్నప్పటినుంచీ కష్టాలంటేఏమిటో తెలియని వ్యక్తులకు కష్టాలలోరుచి తెలియదు. అల్లానే సుఖం గూడా.

"నేను మధ్యతరగతి కుటుంబంలో పుట్టాను కాని ధనికులు పొందే ఆదరణా, బీదలుపొందే ఆవేదనా పొందాను. నా అనుభవంలోని అనాగరికతతో నేను విశిష్టత పొందాను. నేను ఆస్వాదించిన ప్రతీదాంట్లో లోతుపాతులు నిర్దుష్టంగా గమనించాను. కలిమిలేములు కావడికుండలుగా నాకళ్ళకు కట్టింది. నేను దాంట్లో నమ్మాను ఎక్కువగా."

ముఖంఅంతా గంభీరంగా ఉంది. చిన్న ఉపన్యాసధోరణిలో సాగిపోతోంద ఆయన పద్ధతి. ఎంతో శ్రద్ధగా వింటోంది లక్ష్మి. కాని ఇంతవరకు చెప్పింది ఎందుకో అర్థంగాలేదు.

"భాస్కర్"

"మా అమ్మ అన్నకూతుర్ని చూ రమ్మని పంపారు నన్ను. మా మామయ్య ధనవంతుడు. మర్యాదస్తుడు. ఆ పిల్లను నేను ఏ చిన్ననాడో చూశాను. తిరిగి ఎనిమిదిసంవత్సరాల కాలానికి నేను అక్కడికి వెళ్ళడమన్న మాట. అంద చందాల రాణి కాకపోయినా చక్కని వర్చస్సు ఉంది. చక్కటి ఆదర్శాలు ఉన్నాయి. కాని ఆమెతో ఒక్కటే తక్కువ: మర్యాద. పెద్ద చిన్న తారతమ్యాం లేకపోవడం. నాభార్య సంగీత రత్నం అయ్యుండాలనుకున్న నాఊహ ఫలించక పోవడం. ఆ సంబంధం తోసేసినందుకు మా మామయ్యకు, మా అమ్మకు తగనివాడినయ్యాను. ఏన సంబంధం కావాలనే ఈ ఆడమూక మహ గోలచేసింది.

రావుసాహెబ్ వెంకట్రావుగారి సంబంధం రెండోది. షోకులరాణి. అందచందాలనే పదాలు అవసరంలేదు. నర్తకి ఇంకా ఎన్నో ... అన్నిటికీ మించిన కట్నం ముప్పైవేలు. సిరిని కాలదన్నేశా నన్నారు మావాళ్లు. కాని నామనో నిశ్చయాన్ని సిరి మార్చలేక పోయింది.

ఇంకా ఎన్నో జరిగాయి. తరువాత నువ్వు నీలోని రూపం, దానికితగ్గ లక్షణాలు, సంగీతం నన్ను ముగ్ధుణ్ణి చేయబట్టే మనం ఇప్పుడీ పరిస్థితుల్లో ఉన్నాం.

దాని తరువాత జరిగినవన్నీ నీకు బాగా తెలుసు. మనం సంసారాన్నీడుస్తున్నాము. నేనుద్యోగం చేసేచోటు చాలా ఆనందకరంగాఉన్న దిప్పటి దాకా... కాని..."

కొద్దిసేపు నిశ్శబ్దంగాగడిచాయి క్షణాలు. ఏం మాటాడాలో తోచలేదన్నట్లున్నా డాపరిస్థితిలో. లక్ష్మికి ఆ పరిస్థితిలో ఏంచేయాలో తెలియలేదు. రెండుకళ్లువిప్పిచూస్తూ ఉండిపోయిందాతనివైపే, అందని ఆదర్శాలను సాధింప ప్రయత్నించే ఒక వీరవనితలా! ఆరినసిగరెట్టుపై తనకాలుఆన్చి కసిగా నలిపేశాడు రావు. మళ్ళీసాగింది బండిముందుకు.

"ఈ రోజున ఒకవింత సంఘటన జరిగింది లక్ష్మీ! నే నాఫీసులో మామూలుగానే పని చేస్తున్నాను. నిన్న నా కప్పగించిన పని బాగా పూర్తిచేసి మేనేజరుకు పంపాను. ఆయన అభిమానాన్ని ఎదురుచూస్తున్న నాకు "రమ్మనమని" పిలుపు వచ్చింది. లోనికివెళ్ళి సాణువులా నిలిచిపోయా. మేనేజరుస్థానే రావుసాహెబ్ వెంకట రావుగారున్నారు. మేనేజరు నిలబడి ఆయన కేవో కాగితాలు చూపుతున్నారు. ఎందుకో అర్థంగాకుండా నేను చడీ చప్పుడూలేకుండా బయటపడదామని వెనుతిరిగా. "రండి రావు గారూ" అన్న మేనేజరు కంఠం వినిపించింది. ఎందుకో పిడుగుపడినట్లుగా బాధపడ్డా. వెను తిరగగానే "వీరే! రావుగారు, మన అసిస్టెంటు మానేజరు దీన్నింత గొప్పగా చేసింది వీరే!..." అంటూ ఏవో చెప్పుకుపోతున్నాడు. అటు వెంకటరావుగారు, ఇటు నేను ఆయనమీద కన్న ఒకరిమీదొకరికి దృష్టి లగ్నమయింది. కొంత సేపయ్యాక వెంకటరావు "ఇకమీద వెళ్ళచ్చు" అన్నారు. నేనువచ్చి నా స్థలంలో కూర్చున్నా. మనస్సులో ఏదో దొంగతనం చేసినవాడిలా బాధపడ్డాను. తోచలేదు–తల తిరిగినట్లుంది. కొద్ది కాఫీకి బయటికిపోయా!"

సిగరెట్టుతీసి ముట్టించాడు రావు. ఆమండే అగ్గిపుల్లను కాసేపు చూశాడు తీక్షణంగా. చెప్పే దాంట్లో అంతగా బాధపడే అవకాశం ఎదురు చూస్తోంది.

"తిరిగి రాగానే నా బల్లమీద ఒక కవరుండడంతో నా హృదయం కొద్ది తొందరతో కొట్టుకోసాగింది. వెంటనే కొద్దిగా సర్దుకుని తీసి చూశాను. "సాయంత్రం మా యింటికి ఒకసారి రండి. వెంకట్రావు!" అని ఉంది దానిలో. నా ఊహ పరిపరివిధాల సాగిపోయింది. ఆయన కంపెనీకి ప్రొప్రయిటర్ గదా, ఏమిటి వింత? నన్ను ప్రొప్రయిటరుగా పిలిచాడో లేక వెంకట్రావుగా పిలిచాడో అర్థం కాలేదు. ఇంతలో మా మేనేజరు వచ్చి "మిమ్మల్ని రావుసాహెబు గారు సాయంత్రం రమ్మన్నారండీ" అన్నాడు– "ఎందుకు?" అన్నా నేను అర్థంగాక "ఏమో! నాకేంమరి చెప్పలా" అన్నాడాయన.

సాయంత్రం నాల్గింటికి వెళ్లాను వారింటికి. ఏదో లోపల ఒక వేదనమాత్రం పడుతున్నాను. నేను అప్పుడు పెళ్ళి చూపులకనిపోయిన నేను, అదే వెళ్ళడం తిరిగి,

లోపలికెళ్లంగానే ముందుగా ఆయన కూతురు రమాకుమారి కనిపించింది. నన్ను చూచి కొద్ది సిగ్గు అభినయించి, గట్టిగా "డాడీ! వారొచ్చారు

డాడీ" అని అరిచింది! పైనుంచి దిగివచ్చారు వెంకట్రావుగారు.

"రండి–కూర్చోండి" అన్నారు.

"ఆఁ దానికేంలెండి!" అన్నా నేను ముభావంగా.

"కులాసాయేనా! బేబీ! ఏమిటిది? గెస్ట్‌కి కాఫీ గూడా యివ్వవేమిటి?"

"సారీ డాడీ-ఇన్ ఎ మినిట్" అని పరుగెత్తింది రమ లోపలికి.

నాకేమీ అర్థంకావటంలా!

"ఆఁ కులాసా. కాఫీ ఇప్పుడే తాగాను!"

"దానికేం మరోసారి" హిహిహి అని నవ్వాడాయన. నేను చిన్న నవ్వు జతచేశాను.

"తమరు నన్ను దేనికో రమ్మన్నారటగా?"

"అవును మీతో కొద్దిగా మాట్లాడాలని."

ఇంతట్లో రమ కాఫీతో వచ్చింది. కూర్చుని కాఫీ ఆరగించసాగింది. ముగ్గురం తీసుకుంటూండగా-"గుడ్ మార్నింగ్ ఎవ్విరిబడీ" అంటూ ఓ వింత వ్యక్తి వచ్చాడు వింత చొక్కా లాగూలతో.

"ఓరి వచ్చావ్. నీకోసమే చూస్తున్నా" అన్నారు రావుగారు. రమ మాత్రం చిరాకు పడింది.

"యూ గెట్ ఎ లాంగ్, మేమిప్పుడేవస్తాం" అంటూ అతన్ని లాక్కుపోయారాయన పైకి."

"ఇంతకీ ఏమయింది?" ఆదుర్దాగా ప్రశ్నించింది లక్ష్మి.

"చెబుతా ఏమీ లేదు" అంటూ కాసేపు రెస్టు తీసుకున్నాడు రావు.

సస్పెన్సు అనేది కథల్లో చాలా సార్లు పొందాడుగాని ఆచరణలో పెట్టలేదు. కాని ఈసారి పద్ధతిప్రకారం చూస్తే చాలా సులువుగా మనుష్యులను ఒక ఆదుర్దాస్థితిలో ఉంచొచ్చని తేలింది. చాలా పెద్ద ఘనకార్యం చేసినట్టు లోలోపల సంతోషిస్తున్నాడు.

"ఏం చెప్పాలా అని ఆలోచిస్తున్నారా? ఏం అంత ఘనకార్యం ఏం చేశారేమిటి?" అని అసూయ ఉట్టిపడుతూ అన్న లక్ష్మి ముక్కలు నవ్వించాయి రావును.

"మీకేం మీరలాగే నవ్వుతారేమో నా స్థితిలో ఉంటే?" చిన్నబుచ్చుకుంది ముఖం.

కాని రావుకల్లా ఒక్కటె బాధగా ఉంది. ఆడదానికి ఆడదంటే అంత అసూయ ఎందుకుంటుందా అని, ఆ అసూయ ఎందుకో లక్ష్మిలో కన్పించి రావుని ఆలోచనలోని దింపింది. దాని వల్లనే అతను సాగలేక పోయాడు ముందుకు.

"ఏమిటండీ చెప్తారా? చెప్పరా?" నిష్కర్ష ఒలకని ఆ మాటలు తన అసమర్థతను తెలియబరుస్తున్నాయి.

ఇంక లాభంలేదు వనిత విలువ తగ్గించిన ట్లవుతుంది వారికి కన్నీరు తెప్పిస్తే అని—

"వెంటనే వారు పోయారో లేదో రమ నా ప్రక్కగా సోఫాలో కూర్చుంది. నా కర్థంగాలా ఆమెలో ఆ మార్పుకు కారణమేమిటో. నన్ను ఓరచూపులతో కులుకులతో చూస్తోంది."

"చాలుబాబూ మీ కవిత్వం ఉన్నసంగతి చెబుదురూ!"—లక్ష్మి ఆజ్ఞయిచ్చింది.

శిరసావహించుదామని ప్రయత్నిస్తూ—

"మీరు మా ఆఫీసులో పనిచేస్తున్నట్టి వాళ్లే మాకు తెలిసింది. నాన్న ఇందాక చెప్పారు. చాలా సంతోషంగా ఉంది మాకు" అంటూ నవ్వులొలికిస్తూ మాట్లాడటంప్రారంభించింది రమ. నాకేం మాటాడాలో•ఆపరిస్థితిలో తెలియలేదు! రమ సాగించింది సంభాషణ "మీరు అసిస్టెంటు మేనేజరుగా చేరారేమిటి మీముందు మా మేనేజరుగారు తీసిపోతని మీరుండబట్టే వారీమాత్రం నడక సాగిస్తున్నారని ఆఫీసులో మీ తరవాతే అందరనీ నాన్న చెప్పారు. ఆయనగారి కింకో ఉద్యోగంచూసి, మిమ్మల్ని మేనేజరు చేయాలని నాన్న సంకల్పించారు" నామీద ఈ అవ్యాజ ప్రేమ ఆయన కంకురించటానికి కారణమేమిటో తెలియలే నాకు. కాని దీనిలో ఏదో వికృతమైన వింత మాత్రం ఉండి ఉంటుందన్న విషయం నాకు స్పష్టంగా కన్పించింది. నేనునవ్వి ఊరుకున్నాను. కొంచెంసేపు మేం మాటాడుకోలేక పోయాం. ఏదోపిడుగుపడ్డట్టు "రావుజీమనమిద్దరం ఇలా సైలెంట్‌గాకూర్చోడ మేమిటి? ఏంమాట్లాడరేం?" అంది "ఏంమాటాడమంటారు? నాన్నగారు వస్తే బాగుండును ఆయన నాతో ఏదో మాటాడాలన్నారు" అన్నా పైకి చూస్తూ. "వస్తారు కొద్దిసేపట్లో" అంటూ నాచెయ్యి ఆమె తీసుకుంది తన చేతిలోకి.

ఆశ్చర్యంగా, రావుని చూస్తోంది లక్ష్మి, ఆ సమయంలో ఏమన్నా బాగుండదని, ఆప కూడదని సాగాడు ముందుకు రావు.

"వెంటనే పరిస్థితులు అనుమానాస్పదంగా అగుపించాయి. "రమా! ఏమిటది పిల్లవై పోతున్నావేం?" అన్నా నేను "రావ్ నన్ను నీదానిగా చేసికొన్న నీచూపులు ఇప్పటికి నాకింకా జ్ఞాపకం ఉన్నాయి. అనేప్పటికి నాకుతలగొట్టినట్లయింది. "అప్పటినుంచినీకమనం మాకేం తెలియలా" "మరినీకు పెళ్ళిఅయిందిగా" అన్నా నేను"అదీ ఒకపెళ్ళే! చూశావుగా ఇందాక వచ్చినవారే" అప్పుడు నాకంతా అర్థమయింది. "నారిక్వెస్టుతో సెయ్యకు"అన్నది.'స్కాండలస్' అని నేను విదిలించుకున్నాను"

సిగరెట్టు తీసి ముట్టించాడు రావు. విసుగ్గా లక్ష్మి: "అబ్బ, వెధవ సిగరెట్లు చెప్పండీ?"

గత్యంతరంలేక మొదలెట్టాడు రావు.

"ఆ రోజున నన్ను పెళ్ళిచేసుకోనన్నావు పోనీగదా అనుకున్నా, ఈ రోజునకూడా నా కోరిక చెల్లించనన్నావు నిజంగానేగా?" అంది భీకరంగా, కళ్లు ఆకలిని సూచిస్తున్నట్లు పెట్టి, "ఆ!" అన్నా నిర్భయంగా. "మరీ ఓసారి ఆలోచించుకో-లేకపోతే నీ లైఫ్ రుయిన్ చేస్తా" "అంతేగా!" అన్నా నేను నవ్వుతూ. "డాడీ!" అని అరిచింది. "యస్"అంటూ గబగబవచ్చాడు. రమవంక, నావంక చూశాడు. రమ అలిగినట్లుగా, సోఫాలో కళ్ళనీళ్లుపెట్టుకు కూర్చుంది. నేనేమో సాధారణంగా వారు పిలిచిన పనేమిటని అడుగ బోతున్నా, "చూశావా-ఈ ఫెల్లో" అంది రమ. నేను చెప్పరాగానే "గెటవుట్—యూ ఫూల్-ఇగ్నొరెంట్ రెచ్, యూ వుమన్"...అన్నాడాయన. నాకు అర్థంగాలే, ఈయన ఏం చూసి నన్నిట్లా అంటున్నాడో, నేనేమిటి ఇగ్నొరెంట్ ఏమిటి. పైగా వుమన్ అంటాడేమిటి? మతేమయినా పోయిందా?"అనుకున్నా "మీరు నన్ను పిలిచిన పనేమిటి?" అన్నా ధైరంచేసుకుని "నాతో నీకు పనయిపోయింది. నేటితో నీ ఉద్యోగంతో నీకూ పనయిపోయింది-యు ఆర్ డిస్మిస్డ్" అన్నాడాయన. "ఎందుకు?" అన్నా నేను. "యు ఆర్ ఇగ్నొరెంట్. గెటవుట్" అనడంతప్ప మరేమీ ఆయన నలేదు.

"నాకు పూర్తిగా అర్థమయింది, తండ్రీ కూతుళ్ళా పన్నిన పన్నాగమా యిది! అధికారులు, తమ అధికారాన్ని ఈవిధంగా చూపిస్తారని నాకు తెలీదు నాకుమీరో అమోఘమైనపాఠం నేర్పారు- థ్యాంక్స అని నేననేశా! ఈనాడు మనంనిరుద్యోగులం. అధికారబలంతో నన్ను కొనుక్కుందామనుకున్నారు. పిచ్చివెధవలు ఉద్యోగం వారిది కాకపోతే మనం "రుయిన్ట" రుయిన్— వెర్రి బాగులది—" అన్నాడు రావు చిన్నవ్వుతో.

"ఇంతకీ రమను మీరు ముందు పెళ్ళాడక పోబట్టిగా ఈ గొడవ! మరో ఉద్యోగం త్వరలో దొరకుతుందా?"

"ఆ! దానిముఖం అది గాకపోతే మరొకటి" అంటూ రావు లక్ష్మివంక జూచాడు. కన్నీరు తుడుచుకుంటూన్న భార్యను చూసి ఆశ్చర్య పోయాడు.

"ఏమిటది పిచ్చిదానా అధికారం ఉన్నవారంతా చాలామటుకు యింతేనరస. వాటిహద్దులు జవదాటనివాడంటూ ఉండడు. అయినా యీ ప్రపంచం అంతా అధికారోన్మత్తులై ఉంటారన డానికీ వీలులేదు, మనగీత ఎక్కడ బాగుంటే అక్కడే చేరుతాము. బాగుపడతాము."

కన్నీరు తుడుచుకుని లక్ష్మి ఒక్కసారిగా నవ్వి "ఆ ఒక్కటీ పొరబాటు అని తెలుసుకున్నారుగా. వారి ఆటలు సాగనీనందుకు విచార పడటంల్లేదుగా ఉద్యోగం పోయిందని బాధ లేదుగా మరో ఉద్యోగం వస్తుంది లెండి ఏం?" అవునసే సమాధానాన్న పేకిస్తూ అంది లక్ష్మి.

"ఏ ఉద్యోగం రాకపోయినా సరే నాకు విచారంలేదు. నాలక్ష్మి నాదగ్గరుంటే అదే చాలు మా లక్ష్మి అందం ఎంతా అనే ప్రశ్నకు సమాధానంకోసం ఎంతకాలమైనా గడపవలసి వస్తుంది. అదీ గాకపోయినా వాళ్లనీ వీళ్లనీ కొలిచేకన్న భార్యారాధన మేలుగా!" "పోండీ!" అంటూ గారాంగా మూతి ముడుచుకుంది లక్ష్మి.